# దక్షిణాదిపై జాతీయ పార్టీల చిన్నచూపు

- రాష్ట్రం నం.1గా ఉన్నా నష్టమే
- కేంద్రం నుంచి తక్కువ నిధులు
- పార్లమెంట్ సీట్లు తగ్గే ప్రమాదం
- టీచర్ల మధ్య తేడా సీఎంకు తగదు
- సిద్దిపేటలో మాజీమంత్రి హరీశ్



సిద్దిపేటలో ట్రస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

సిద్దిపేట, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): దక్షిణాది రాష్ట్రాలు అంటే కేంద్రానికి, జాతీయ పార్టీలకు చిన్నచూపు అని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ, కర్ణాటక, ఏపీ, కేరళ, తమిళనాడు పోటీపడి అభివృద్ధి చెందటం కూడా ఓ విధంగా నష్టం కలిగిస్తున్నదని తెలిపారు. శనివారం సిద్దిపేటలోని పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'రాష్ట్రం నంబర్ వన్‌గా ఉన్నా నష్టాలు ఉన్నాయి. బాగాపనిచేయటం కూడా ఇబ్బందిగా మారుతుంది. ఆర్థికంగా ఫర్ క్యాపిటా ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉండటం వల్ల కేంద్రం నుంచి నిధులు తక్కువగా వస్తాయి. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేస్తే సీట్లు తగ్గే ప్రమాదం ఉంటుంది. ఇక్కడి ప్రాంత ఎంపీ సీట్లు తగ్గితే మళ్లీ నార్త్ ఇండియన్ వాళ్లదే కేంద్రంలో పెత్తనం ఉంటుంది. ఇది ఆలోచించాల్సిన అంశం' అని వివరించారు. వెనుకబడిన రాష్ట్రాలకు నిధులు ఇస్తామని కేంద్రం అంటుందని.. అలా బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాలకే ఎక్కువ నిధులు వెళ్తాయని వెల్లడించారు. కష్టపడి తెలంగాణను అభివృద్ధి చేసుకుంటున్నామని, తమ నిధులకు తమకు ఇవ్వాలని 16వ ఆర్థిక సంఘం సమావేశంలో తాను చెప్పినట్టు గుర్తుచేశారు. ఎంత సేపు వెనుకబడిన ప్రాంతాల్లో నిధుల కేటాయింపు ఎక్కువగా ఉంటే, తెలంగాణ పరిస్థితి ఎలా? అని ప్రశ్నించానని తెలిపారు.

### ప్రైవేట్ టీచర్లను కించపరిచేలా రేవంత్ వ్యాఖ్యలు

'ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్ల మధ్య తేడా చూపి ప్రైవేట్ టీచర్లను తక్కువచేసి మాట్లాడారు. అది దురదృష్టకరం. ఉపాధ్యాయుల అంశంలో సీఎంకు వివక్ష ఉండకూడదు. ప్రభుత్వానికి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు రెండు కండ్లు. ప్రైవేట్ ఉపాధ్యాయులు జీతాలు తక్కువ ఉండవచ్చు. కానీ, సామర్థ్యంలో తక్కువేమీ కాదు. ఒకరిని మెచ్చుకునే క్రమంలో ఇంకొకరిని కించపరిచే వ్యాఖ్యలు సీఎం రేవంత్‌రెడ్డి స్థాయి మనిషికి తగవు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థులను ప్రభుత్వం చిన్నచూపు చూసింది. 10 నెలలైనా నిధులు రాలేదు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధులు వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వాలు చేయాల్సిన పనిని ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో 34.50 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే, సర్కారు పాఠశాలల్లో 25.68 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని వివరించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనూ పోటీ పెరిగిందని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, ట్రస్మా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ట్రస్మా రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు సిద్దిపేట జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ఎమ్మెల్యే గాంధీ కుమారుడు, కోబ్రదర్‌పై కేసు

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి ఘటనలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తనయుడు, కో బ్రదర్‌పై పోలీసులు ఎట్టకేలకు కేసు నమోదు చేశారు. దాడి జరిగిన రోజు ఎమ్మెల్యే గాంధీతోపాటు 15మందిపై వేర్వేరు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేశారు. దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్న గాంధీ తనయుడు, కో బ్రదర్‌పై కేసులు నమోదు చేయలేదు. బీఆర్‌ఎస్ శ్రేణులు పోలీసుల తీరుపై భగ్గుమనడంతో దిగివచ్చారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే గాంధీ తనయుడు, కో-బ్రదర్‌పై 109 (1), 189, 191(2), 191(3), 132, 329, 333, 324(4), 324(5), 351(2) రెడ్‌విత్ 190బీఎన్‌ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

### అప్పుడు కనిపించలేదా?

దాడి జరిగిన రోజు నుంచీ ఇప్పటి వరకు దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ కుమారుడు, కో బ్రదర్ కనిపించలేదా అని బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. వారిపై అదే రోజు కేసులు ఎందుకు నమోదు చేయలేదని మండిపడ్డాయి. దాడి ఘటనలో నిందితులను తప్పించడంపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో ఆలస్యంగానైనా పోలీసులు వారిపై కేసులు నమోదు చేశారు.

# త్వరలో బీఆర్‌ఎస్ కీలక సమావేశం

- వారం పదిరోజుల్లో కేసీఆర్ దిశానిర్దేశం!

హైదరాబాద్, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన త్వరలో కీలక సమావేశం జరుగనున్నది. రుణమాఫీ, రైతు భరోసా, పంట పరిహారం ప్రశ్నార్థకమైన వేళ.. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరోవైపు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా హైడ్రా పేరుతో కొనసాగుతున్న విధ్వంసం.. కాంగ్రెస్ పార్టీ కుట్ర వ్యూహాలతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. సర్కారు శాఖల మధ్య, మంత్రుల మధ్య సమన్వయం కొరవడి పాలన అస్తవ్యస్తమైందనే ఆందోళన వ్యక్తం అవుతున్నది. పుట్టెడు కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలబడాల్సిన అనివార్యత నెలకొన్న నేపథ్యంలో బీఆర్‌ఎస్ అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కేసీఆర్ వారం పది రోజుల్లో కీలక సమావేశాన్ని నిర్వహించి దిశానిర్దేశం చేయనున్నట్టు విశ్వసనీయ సమాచారం.


**J.B. INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY** JBIT1
(UGC AUTONOMOUS) (Sponsored by J.B. EDUCATIONAL SOCIETY)
(Accredited by NBA & NAAC, Approved by AICTE & Permanently Affiliated to JNTUH)
Bhaskar Nagar, Yenkapally (V), Moinabad (M), R.R.Dist., Hyderabad-500 075.
Ph: 08417-235127 / 9989623333, 9908058222. Web: www.jbiet.edu.in

Admission Notification for Category 'B' seats in M.Tech & MBA for the Academic Year 2024 - 25.
Applications are invited for admission into Category 'B' seats in M.Tech & MBA from the eligible candidates for the following courses.

| COURSES | INTAKE | MANAGEMENT QUOTA |
|---|---|---|
| Computer Science Engineering (CSE) | 12 | 04 |
| VLSISD (ECE) | 12 | 04 |
| Electrical Power Systems (EEE) | 12 | 04 |
| CAD/ CAM (MECH) | 12 | 04 |
| Structural Engineering (CE) | 18 | 05 |
| MBA | 120 | 36 |

**BHASKAR PHARMACY COLLEGE (BSKP1)**
(Sponsored by J.B. EDUCATIONAL SOCIETY) (Approved by PCI & Affiliated to JNTUH)
Bhaskar Nagar, Yenkapally (V), Moinabad (M), R.R.Dist, Hyderabad- 500 075.
Phone : 9704540194, 6304042130, Web: www.bpc.edu.in

Admission Notification for Category 'B' seats in M.Pharm & Pharm.D (PB) for the Academic Year 2024 - 25.

| COURSES | INTAKE | MANAGEMENT QUOTA |
|---|---|---|
| Pharmaceutics | 15 | 04 |
| Pharmacology | 15 | 04 |
| Pharm.D (PB) | 10 | 03 |

Applications are invited for admissions into M.Tech, MBA, M.Pharm and Pharm.D(PB) courses under B-Category seats for the Academic Year 2024-25 in the prescribed format available at website www.jbiet.edu.in, & www.bpc.edu.in , Demand Draft/ Cash for Rs.500/- Drawn in favor of "Principal JBIET"and "Principal BPC" respectively payable at Hyderabad towards Registration Fee (Non-Refundable) and Submit a Xerox copies of relevant Certificates, any working day between 11 A.M to 4 P.M on or before 25-09-2024 at the respect Colleges premises. Admissions will be made as per the rules and regulations of TGCHE Guidelines.


# తెలంగాణలో రౌడీ రాజ్యం

- రాజ్యాంగాన్ని రక్షిస్తానని రాహుల్ అంటుంటే.. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఖూనీ చేస్తున్నాడు
- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్



పెద్దపల్లిలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

పెద్దపల్లి, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో రౌడీ రాజ్యం నడుస్తున్నదని, రాజ్యాంగాన్ని రక్షిస్తానని రాహుల్ గాంధీ అంటుంటే రేవంత్‌రెడ్డి మాత్రం ఖూనీ చేస్తున్నాడని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. పెద్దపల్లి జిల్లా పార్టీ నాయకురాలు దాసరి ఉషను పోలీసులు హౌజ్ అరెస్టు చేసిన విషయాన్ని తెలుసుకొన్న ఆయన శనివారం ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. హౌజ్ అరెస్టును నిరసిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ఏ ప్రాంతంలోనైనా మంత్రులు పర్యటించే సందర్భంలో సమస్యల పరిష్కారం కోసం నాయకులు, ప్రజలు వినతి పత్రాలు ఇచ్చే సంప్రదాయం ఉంటుందని, కానీ పెద్దపల్లి జిల్లాలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛలేకుండా పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి బీఆర్‌ఎస్ అంటే అంత భయమెందుకని ప్రశ్నించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకు ఆయన పలు ప్రశ్నలను సంధించారు. బడ్జెట్‌లో పెట్టిన ఎస్సీ, ఎస్టీ, బీసీ నిధులు మంజూరు చేశారా? ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2023 డిసెంబర్ తర్వాత ఒక్క లోనైనా ఇచ్చారా? ఈ అంశాలపై చర్చకు సిద్ధమా? హైదరాబాద్‌లోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద చర్చకు తాను సిద్ధమని, భట్టి, రేవంత్ సిద్ధమా? అని సవాల్ విసిరారు.



ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ట్రస్ట్ ఆఫ్ పటేల్స్ నిర్వాహకులు

## రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుకుసాగాలి

- మంత్రివర్గంలో మున్నూరుకాపులకు చోటుదక్కకపోవడం బాధాకరం
- ట్రస్ట్ ఆఫ్ పటేల్స్ ప్రారంభోత్సవంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

హైదరాబాద్, సెప్టెంబర్14(నమస్తే తెలంగాణ): రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుసాగాలని రాజ్యసభ సభ్యుడు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లో ట్రస్ట్ ఆఫ్ పటేల్స్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం నగర శివారులోని నాగారాం ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. ఏపీ, తెలంగాణ మంత్రివర్గంలో మున్నూరుకాపులు లేకపోవడం ఇప్పుడే చూస్తున్నామన్నారు. అసెంబ్లీలోనూ ఎమ్మెల్యేల సంఖ్య తగ్గిందని చెప్పారు. వచ్చే మంత్రివర్గ విస్తరణలో ప్రాతినిధ్యం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రస్ట్ ఆఫ్ పటేల్స్ ఏర్పాటును స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. ఎంపీ నిధుల నుంచి జగిత్యాల జిల్లాకు చెందిన మిచ్చమ్మ ట్రస్ట్, ట్రస్ట్ ఆఫ్ పటేల్స్‌కు రెండు ఆంబులెన్స్‌లు అందజేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వీ ప్రకాశ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యుడు సీ విఠల్, రౌతు కనుకయ్య పాల్గొన్నారు.

# పౌరహక్కుల నేతల అరెస్ట్

- రఘునాథపాలెం ఎన్‌కౌంటర్ ప్రాంతానికి వెళ్తుండగా అదుపులోకి..
- వెంటనే విడుదల చేయాలి : టీపీఎఫ్ డిమాండ్



మణుగూరులో పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

అశ్వాపురం/సారపాక, సెప్టెంబర్ 14 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథపాలెం అటవీ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌పై నిజనిర్ధారణకు శనివారం బస్సులో వెళ్తున్న పౌరహక్కుల సంఘం నేతలను మణుగూరు పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. రఘునాథపాలెం అటవీ ప్రాంతంలో ఈ నెల 5న గ్రేహౌండ్స్ బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. దీనిపై నిజనిర్ధారణ చేపట్టేందుకు పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి నారాయణతోపాటు మరో 14 మంది ఘటనా స్థలం వద్దకు వెళ్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని అక్కడికి వెళ్లనీయకుండా మణుగూరులో అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మణుగూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మీడియాకు విషయం తెలియడంతో అక్కడి నుంచి వారిని అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించి నిర్బంధించారు. అనంతరం కొత్తగూడెం వైపు తీసుకెళ్లారు. వారిని ఎక్కడికి తీసుకెళ్తున్నారని ప్రశ్నించిన మీడియాకు.. వివరాలు చెప్పేందుకు సీఐ అశోక్‌రెడ్డి నిరాకరించారు. వీరి నిర్బంధాన్ని ప్రజాఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం, కోకన్వీనర్ మంతెన సంజీవరావు ఒక ప్రకటనలో ఖండించారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.


**కళ్యాణమస్తు**
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

**శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో**
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439



**వధువు కావలెను**

★రెడ్డి:27 Yrs, 5'11", B.Tech, MS, SWE, USA, 150 K P/A. Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి:26 Yrs, 5'10", B.Tech, SWE, Hyd, 16 Lakhs P/A గల వరుడికి వధువు కావలెను. 9246960888

★కాపు:28 Yrs, 5'11", B.Tech., SWE, Hyd, Bangalore, 15 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను.9701960229

★మున్నూరు కాపు: 27 Yrs, 5'10", B.Tech, MBA, SWE, Hyd, 22 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★పద్మశాలి: 26 Yrs, 5'9", B.Tech, SWE, Hyd, 11 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★పద్మశాలి: 28 Yrs, 5'7", MCA, Govt. Emp., Hyd, 10 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★ముదిరాజ్: 28 Yrs, 5'8", B.Tech SWE, Hyd, 10 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★హిందూ-మాల:27 Yrs, 5'9", B.Tech (IIT), SWE, Bangalore, 30 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★హిందూ-మాదిగ: 28 Yrs, 5'8", B.Tech, SWE, Hyd, 70,000/- P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★Reddy-2nd Match: 36 Yrs, 5'11", MS, USA, SWE, 200K P/A, Well Settled గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

**వరుడు కావలెను**

★రెడ్డి:25 Yrs, 5'4", B.Tech, SWE, USA, 200K P/A, Well Settled గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★రెడ్డి:24 Yrs, 5'5", M.Tech (IIT), SWE, 8 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★కాపు:25 Yrs, 5'4", B.Tech SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★మున్నూరుకాపు:23 Yrs, 5'3", B.Tech, SWE, Bangalore, 12 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★పద్మశాలి:26 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 8 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★పద్మశాలి: 23 Yrs, 5'3", B.Tech., SWE, Hyd, 9 Lakhs P/A గల వధువుకి (India/USA) వరుడు కావలెను. 9246960888

★ముదిరాజ్: 26 Yrs, 5'4", MBBS, MD, Doctor, Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★ హిందూ-మాల: 26 Yrs, 5'4", B.Tech., SWE, Hyd, 14 Lakhs P/A గల వధువుకి వరుడు కావలెను. 7207930999

★మాదిగ:25 Yrs, 5'5", MBA, HR, 50,000/- PM గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★రెడ్డి-2nd Match: 36 Yrs, 5'4", B.Tech., MS, SWE, USA, Govt. Emp., 65 K P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. (Now in Hyd) 9030315599

**వధువు కావలెను**
పేరు: శ్రీనివాస్, వయస్సు: 30 సంవత్సరములు, వృత్తి: టిఫిన్ మాస్టర్. మంచి జీతం కలదు. సొంత ఇల్లు లేదు. Next Year వరకు తీసుకుంటాము. కుల, కట్న ప్రసక్తి లేదు. చదువు కూడా అవసరం లేదు. పద్ధతి గల మంచి వధువు కోసం చూస్తున్నాము. మరిన్ని వివరాల కొరకు.
సంప్ర: 9908194668

**వరుడు కావలెను**
★ఆర్య వైశ్య: 21y&23y&24y&26y&28y&30y&31y & 33y&34y&36y&37y&39y&41y&42y&44y&45y&47y &48y&50y&53y&55y&57y&58y&59y/జి.సుప్రజా గుప్తా "మా సేవ" (Since1998):PH/WA:9291503949.

★ 52 సంవత్సరాల విడో వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు, నో బ్రోకర్స్ డైరెక్ట్, సంప్రదించండి : 8790224017

**వధువు కావలెను**
★ కోమట్ల అమ్మాయి కావలెను: కోమట్ల అబ్బాయి 36 MSc., ప్రైవేట్ లెక్చరర్ 30 వేలు, ఆస్తి 60 లక్షలు, నల్లగొండ M9HB, మునుగోడ్ రోడ్, వీరయ్య: 9121325068

4 లైన్ల ప్రకటనకు 500/- [+GST అదనం]
ప్రతి అదనపు లైనుకు 125/-
98480 77857









**THE INDIAN NAVY**
online application are invited from eligible unmarried men and unmarried women candidates for grant of Short Service Commission (SSC) for course commencing Jun 2025 at Indian Naval Academy Ezhimala, Kerala.

| Branch/Cadre | Vacancies* | Gender |
|---|---|---|
| General Service {GS(X)/ Hydro Cadre | 56 (Including 06 Hydro) | Men and Women {maximum of 15 vacancies in GS (X) and 02 vacancies in GS (Hydro) for women} |
| Pilot | 24 | Men and Women (maximum of 07 vacancies for women) |
| Naval Air Operations Officer (Air Crew) | 21 | Men and Women (maximum of 06 vacancies for women) |
| Air Traffic Controller(ATC) | 20 | Men and Women (maximum of 06 vacancies for women) |
| Logistics | 20 | Men and Women (maximum of 06 vacancies for women) |
| Naval Armament Inspectorate Cadre(NAIC) | 16 | Men and Women |
| Education | 15 | Men and Women |
| Engineering Branch {General Service (GS)} | 36 | Men and Women (maximum of 11 vacancies for women) |
| Electrical Branch {General Service (GS)} | 42 | Men and Women (maximum of 13 vacancies for women) |

CBC 10701/13/0026/2425

The Vacancies are tentative and may be changed depending on availability of training slots. Candidates will be inducted in the rank of Sub Lieutenant.

LAST DATE FOR SUBMISSION OF ONLINE APPLICATION 29 SEP 2024

For eligibility criteria and specific details for the batch, visit www.joinindiannavy.gov.in and

EMPLOYMENT NEWS DATED 14 SEP 2024

Scan this QR Code to apply online